## కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్ ప్రచార జోరు



2




# మనం రంగారెడ్డి

వికారాబాద్ - మేడ్చల్

బుధవారం | 22 | నవంబర్ | 2023 | పేజీలు : 6


## ఓటమి భయంతోనే కేటీఆర్ నిరుద్యోగుల జపం



2

- హాలీవుడ్ నటులను మించిన స్థాయిలో కేటీఆర్ నటన
- 2018లో యుద్ధం చేయాలని కత్తి చేతికిస్తే అస్త్రసన్యాసం చేసిన సుధీర్‌రెడ్డి
- బీఆర్ఎస్ మ్యానిఫెస్టోలోని అంశాలకే దిక్కు లేదు.. ఇంకా కొత్త పథకాలా..?
- గాడిదలకు గడ్డి వేసి ఆవులకు పాలు పిండితే రావనే బీఆర్ఎస్ను ఓడించి బీజేపీని గెలిపించిన ఎల్బీనగర్ ప్రజలు
- ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి

# ఉప్పల్‌లో గెలిచిపోయామనిపిస్తుంది



ఉప్పల్ రింగ్ రోడ్‌లో కేటీఆర్ రోడ్ షో




3

## వార్త సేకరణలో వివాదం



2

- హిందు ఫోటోగ్రాఫర్ నగర గోపాల్‌పై దాడి
- దాడి చేసిన 10టీవీ ప్రతినిధి మహేష్ గౌడ్ పై చర్యలు తీసుకోవాలని డిమాండ్
- పోలీస్ స్టేషన్ ఎదుట ఫోటోగ్రాఫర్ల ధర్నా

## అభివృద్ధికి పట్టం కట్టాలి



- మరింత అభివృద్ధికి మరొక్కమారు బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలి
- బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తాయి

3

## ఎల్బీనగర్ గడ్డ.. బహుజనుల అడ్డ..



- ఘనంగా స్వాగతించిన స్వర్ణకార సంఘం
- గెలుపే లక్ష్యంగా... దూసుకుపోతున్న రాయబండి

2

## వార్త సేకరణలో వివాదం



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 21 (మనం న్యూస్) :** నేరేడ్ మెట్‌లో బీజేపీ కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ వాయిపురి కాలనీలో ఏర్పాటు చేసిన కార్యక్రమ సమాచారాన్ని సేకరించేందుకు వచ్చిన హిందూ ఫోటోగ్రాఫర్ నగర గోపాల్, 10టీవీ స్ట్రింగర్ మహేష్ మధ్య జరిగిన ఘర్షణ దాడికి దారితీసింది. ఫోటో కోసం పక్కకు జరగాలని ఫోటో గ్రాఫర్ గోపాల్ కు మహేష్ గౌడ్ కు మధ్య వాగ్వివాదం చొటు చేసుకుంది. దీంతో మహేష్ గౌడ్ కర్రతో గోపాల్ పై దాడి చేశాడు. గోపాల్ తలకు తల పగిలి రక్తస్రావం కావటంతో గోపాల్ కుప్పకూలాడు. వెంటనే చికిత్స నిమిత్తం స్థానిక ఆసుపత్రికి తరలించి నేరేడ్ మెట్ పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. కాగా ఫోటో గ్రాఫర్స్ సంఘం ప్రతినిధులు పోలీస్ స్టేషన్ ఎదుట ధర్నా నిర్వహించారు. దాడికి పాల్పడిన మహేష్ గౌడ్ పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ పోలీస్ స్టేషన్ ఎదుట బైఠాయించారు. దాడికి పాల్పడిన మహేష్ గౌడ్‌ను పోలీసులకు అప్పగిస్తే ఏలా వదిలివేశారాని ప్రశ్నించారు. మల్కాజిగిరి ఏసీపీ రవీందర్ పోలీస్ స్టేషన్‌కు చేరుకుని దాడికి పాల్పడిన వారిపై తగిన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ధర్నాలో దేవ, వినయ్, అనిల్, సురేష్, శ్రీధర్, శ్రీనివాస్ శెట్టి లతో పాటు పలవురు ఫోటో గ్రాపర్లు పాల్గొన్నారు.

## కుత్బుల్లాపూర్‌లో బిఆర్ఎస్ ప్రచార జోరు

- **రూ.200 పెన్షన్‌ని రూ.4000 చేసింది బిఆర్ఎస్**
- **దళితుల అభ్యున్నతి కోసం అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టింది బిఆర్ఎస్**

**కుత్బుల్లాపూర్, నవంబర్ 21(మనం న్యూస్) :** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో టిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి కెపి వివేకానంద గౌడ్ తన ప్రచార జోరును కొనసాగిస్తున్నారు సోమవారం వేరువేరు.. కార్యక్రమాల సభలు పాల్గొని మాట్లాడుతూ.... గత పాలకుల హయాంలో 200 రూపాయల పింఛన్ ఇవ్వాలంటే ఇబ్బంది పడేవారని, నేడు బీఆర్ ఎస్ హయాంలో 4016 రూపాయలు ఇస్తున్నారని సీఎం కేసీఆర్ అన్నారు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో సుమారు 4653 మందికి ఆసరా పింఛన్లు అందజేశామని, గిఫ్ట్ ఎ స్మైల్ కింద 150 మంది వికలాంగులకు స్కూటీలు అందించామని, సుభాష్ నగర్ డివిజన్లో వికలాంగుల కోసం లూయిస్ బ్రెయిలీ భవనం పేరుతో ప్రత్యేక భవనాన్ని ఏర్పాటు చేశామని, మరికొంత మందికి రానున్న రోజుల్లో ఆసరా పింఛన్లు ఇస్తామన్నారు. అనంతరం సూరారం లోని బీమా గార్డెన్స్లో టీఎస్ఎమ్మార్పీఎస్ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన మాదిగల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే కేపీ వివేకానంద హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కెపి మాట్లాడుతూ... 75 ఏళ్ల స్వతంత్ర భారతావనిలో ఎలాంటి అభివృద్ధి లేకుండా స్వయం ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న దళితులకు దళిత బంధు అనేక సంక్షేమ పథకాల ద్వారా రుణాలు అందించి ఆర్థికంగా నిలదొక్కుకునేల సహకారం అందించిన ఏకైక పార్టీ బిఆర్ఎస్ అని అన్నారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు కార్యకర్తలు వివిధ కాలనీల సంక్షేమ సభ్యులు తదితరులు ఉన్నారు.



# ఓటమి భయంతోనే కేటీఆర్ నిరుద్యోగుల జపం





**రంగారెడ్డి బ్యూరో/ఎల్బీనగర్, నవంబర్ 21 మనం న్యూస్ :** ఎన్నికల్లో ఓడిపోతామనే భయంతోనే తొమ్మిదేళ్లలో గుర్తుకు రాని నిరుద్యోగులు బీఆర్ఎస్ నాయకులకు ఇప్పుడు గుర్తుకొచ్చారని ఎల్బీనగర్ నియోజకవర్గ బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి సామ రంగారెడ్డి మండిపడ్డారు. మంగళవారం బీఎన్రెడ్డినగర్ డివిజన్లో ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి, కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డితో కలసి సామ రంగారెడ్డి ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల ముందు హాలీవుడ్ నటులను మించిన స్థాయిలో బీఆర్ఎస్ నాయకులు అనేక డ్రామాలాడతారన్నారు. కేసీఆర్ ప్రభుత్వం తెలంగాణ యువతను నిర్వీర్యం చేసిందన్నారు. ఇనాళ్లూ గుర్తుకు రాని జాబ్ క్యాలెండర్ ఇప్పుడు గుర్తుకు రావడం విడ్డూరంగా ఉందన్నారు. టీఎస్పీఎస్సీని ప్రక్షాళన చేస్తామని కేసీఆర్ పేర్కొనడం బీఆర్ఎస్ ప్రభుత్వం అవకతవకలకు పాల్పడిరదనడానికి నిదర్శనమన్నారు. ఎన్నికల ముందు కేటీఆర్ డ్రామాలు తారాస్థాయికి చేరాయన్నారు. ఓటమి భయంతో యూట్యూబ్ ఛానళ్ల కోసం వంటలు చేయడానికి, విదార్థుల వద్దకు వెళ్లి ఫొటో షూట్లు చేయడానికి పరిగెడుతున్నారన్నారు. పేపర్ లీకేజీలతో నిరుద్యోగుల జీవితాలను నట్టేట ముంచిన కేటీఆర్ నంగనాచి మాటలను నిరుద్యోగులు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. 2018 ఎన్నికల మ్యానిఫెస్టోలోని హామీలనే నెరవేర్చని కేసీఆర్ ప్రభుత్వం యొక్క 2023 మ్యానిఫెస్టోను ప్రజలు నమ్మే పరిస్థితిలో లేరన్నారు. ఆచరణకు సాధ్యం కాని అంశాలను మ్యానిఫెస్టోలో పేర్కొన్న బీఆర్ఎస్ 18 ఏళ్లు నిండిన యువతులకు నెలకు మూడు వేలు ఇస్తామనడం విడ్డూరంగా ఉందన్నారు. డబుల్ బెడ్ రూంలు, దళితబంధు, బీసీబంధు, గృహలక్ష్మి పథకాల సంగతి ఏంమైందని ప్రజలు ఓట్ల కొరకు వచ్చే బీఆర్ఎస్ నాయకులను నిలదీయాలని సూచించారు. నిరుద్యోగ భృతి సంగతి ఏమైందో కేటీఆర్ చెప్పాలన్నారు. గాడిదలకు గడ్డి వేసి ఆవులకు పాలు పిండితే పాలు రావనే సంగతి నియోజకవర్గ ప్రజలకు తెలుసు కాబట్టే ఎల్బీనగర్ ప్రజలు కేసీఆర్ అభ్యర్థులను గత ఏ ఎన్నికల్లో గెలిపించలేదని, ఇప్పుడు గెలిపించడానికి సిద్ధంగా లేరన్నారు. మొగులులో చెట్టు పెట్టి నీళ్లు పోస్తే పండ్లు రావనే సంగతి ఎల్బీనగర్ ప్రజలకు తెలుసు కాబట్టే జీహెచ్ఎంసీ ఎన్నికల్లో నియోజకవర్గంలోని 11కు 11 డివిజన్లలో బీజేపీ అభ్యర్థులను గెలిపించారన్నారు. ఉద్యమ పురిటి గడ్డ అయిన ఎల్బీనగర్లో కేసీఆర్ పార్టీ ఎప్పుడూ విజయం సాధించలేదన్నారు. కత్తి వేరే వాళ్లకు ఇచ్చి యుద్ధం సుధీర్‌రెడ్డిని చేయమంటే బాగుండదనే ఉద్దేశంతోనే ఎల్బీనగర్ ప్రజలు 2018లో టీఆర్ఎస్ అభ్యర్థిని ఓడిరచి, ప్రజాకూటమి మద్దతుతో కాంగ్రెస్ అభ్యర్థి అయిన సుధీర్‌రెడ్డిని గెలిపించారన్నారు. కానీ, సుధీర్‌రెడ్డి మాత్రం నియోజకవర్గ ప్రజలను మోసం చేసి, పదవుల కోసం, అక్రమ ఆస్తులను కాపాడుకోవడానికి అస్త్రసన్యాసం చేసి అధికార పార్టీకి అమ్ముడు పోయాడన్నారు. 2018లో ఎల్బీనగర్ ప్రజలు కత్తి ఇవ్వని టీఆర్ఎస్ అభ్యర్థిని.. కత్తి ఇచ్చి యుద్ధంలో గెలిపిస్తే, గెలిచిన సుధీర్‌రెడ్డిని అంగట్లో సరుకు మాదిరిగా కొనుక్కుని, ఆ ఇద్దరినీ పక్కన పెట్టుకుని, ఇప్పుడు సుధీర్‌రెడ్డికి ఓట్లు వేసి గెలిపించాలనే కేటీఆర్ మాటలను చూసి ఎల్బీనగర్ ప్రజలు నవ్వుకుంటున్నారన్నారు. తాము ఏం చేసినా, ఏం చెప్పినా ప్రజలు నమ్ముతారనే భ్రమలో ఉన్న కేటీర్కు, ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డికి ఈ ఎన్నికల్లో తగిన బుద్ధి చెబుతారన్నారు. జీహెచ్ఎంసీ ఎన్నికల్లో ఎల్బీనగర్ ప్రజలు సరైన తీర్పు ఇచ్చారని, ఈ ఎన్నికల్లో కూడా మళ్లీ ఆ తీర్పే పునరావృతమవుతుందన్నారు.

### కేసీఆర్ కుటుంబం పాలిట అంకుశం బీజేపీ : ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి

నిరంకుశ, కుటుంబ, గడీల పాలనతో రాష్ట్ర ప్రజలు విసిగి వేసారి పోయారని టీచర్స్ ఎమ్మెల్సీ ఏవీయన్ రెడ్డి అన్నారు. డిసెంబర్ 3న తెలంగాణ ప్రజలు కేసీఆర్ కుటుంబ కబంధ హస్తాల నుండి బయట పడతారన్నారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని, బీఆర్ఎస్ను తరిమికొట్టడం తథ్యమని ఏవీయన్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కుటుంబం పాలిట అంకుశం బీజేపీ అనే స్థిర అభిప్రాయంతో ప్రజలు ఉన్నారన్నారు. యావత్ నిరుద్యోగ సమాజం బీఆర్ఎస్ పట్ల ఆగ్రహ జ్వాలలు వ్యక్తం చేస్తుందని, నిరుద్యోగులు స్వచ్ఛందంగా బీఆర్ఎస్కు వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారంటే పరిస్థితి ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవచ్చన్నారు. ఈ ఎన్నికల్లో బీజేపీ తప్పక విజయం సాధిస్తుందన్నారు.

### హత్య చేసి సంతాపం వ్యక్తం చేసిన చందంగా కేటీఆర్ తీరు : మొద్దు లచ్చిరెడ్డి

కార్పొరేటర్ మొద్దు లచ్చిరెడ్డి మాట్లాడుతూ..కేటీఆర్ తీరు హత్య చేసి సంతాపం వ్యక్తం చేసిన చందంగా ఉందని మండిపడ్డారు. కేసీఆర్ కుటుంబానికి నిరుద్యోగుల ఉసురు తగులుతుందన్నారు. ఉద్యోగం లేదనే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్న యువతి పట్ల అవాకులు, చవాకులు పేలిన కేటీఆర్..ఆ తర్వాత తన అధికార బలంతో తిమ్మిని బమ్మి చేశాడన్నారు. మలిదశ తెలంగాణ ఉద్యమంలో నిరుద్యోగులు ఏవిధంగా మర్లబడ్డారో, ఇప్పుడు కేసీఆర్ కుటుంబంపై కూడా అదేవిధంగా మర్లబడుతున్నారన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని డ్రామాలు ఆడినా, వారికి ఓటుతో బుద్ధి చెప్పి ఇంటికి పంపించాలనే స్థిర నిశ్చయంతో ఎల్బీనగర్ ప్రజలు ఉన్నారన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ కాలనీ సంక్షేమ నాయకులు, బీజేపీ నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## ఎల్బీనగర్ గడ్డ.. బహుజనుల అడ్డ..

**రంగారెడ్డి బ్యూరో/ఎల్బీనగర్, నవంబర్ 21, మనం న్యూస్ :** మంగళవారం ఎల్బీనగర్ నియోజకవర్గం లో బిఎల్ఎఫ్ బలపరిచిన వర్కర్స్ పార్టీ అభ్యర్థి రాయ బండి పాండురంగ చారి గెలుపు కోసం ప్రచార భాగంలో బ్యాంక్ కాలనీ, కాకతీయ కాలనీ,మెట్రో కాలనీ, ఎస్బిఐ కాలనీ, దిల్సుక్నగర్, శ్రీకృష్ణ నగర్ కాలనీ, పిఎన్‌టి కాలనీ స్వర్ణకార కాలనీలో ముమ్మురంగా ఓటర్లను ఆకట్టుకోవడం జరిగింది. ఈ సందర్భంగా ప్రచార భాగంలో బస్తీవాసుల సమస్యలు ఎక్కడ సమస్యలు అక్కడే ఉన్నాయని, నా దృష్టికి వచ్చాయని, నాకు ఓటు వేసి గెలిపించండి ఈ సమస్యలు వెంటనే పరిష్కరిస్తారని వారికి భరోసా ఇచ్చారు. అనంతరం దిల్సుఖ్నగర్లోని స్వర్ణకార సంఘాల నాయకులు కీర్తి గాని అనంత చారి, నరసింహ చారిమరియు వారి కార్యవర్గం ఘనంగా ఆహ్వానించి, శాలువలతో సత్కరించి, స్వర్ణకార సంఘం సభ్యుల ఓట్లు ఒక్క ఓటు మిస్ కాకుండా కత్తెర గుర్తుకు ఓటు వేసి, అఖండ మెజారిటీతో గెలిపిస్తామని హామీ ఇవ్వడంతో.. పాండురంగాచారికి కొండంత ధైర్యం కల్పించారు ఈ సందర్భంగా ఎల్బీనగర్ ఎమ్మెల్యే గెలిచే అభ్యర్థి పాండురంగ చారి మాట్లాడుతూ గత 33 సంవత్సరాలుగా వామపక్ష భావజాలంతో బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ సబ్బండ వర్గాల పేదల పక్షాన పోరాటం చేసిన సాధారణ వ్యక్తిగా, ఎల్బీనగర్ నియోజకవర్గం ప్రాంతంలో వివిధ జిల్లా నుంచి పొట్ట చేత పట్టుకొని వచ్చి సంవత్సరాలు గడుస్తున్న ఇల్లు లేక ఇంటికి కిరాయిలుకట్టలేక నానా ఇబ్బందులు పడుతుంటే ప్రభుత్వం మొండి చేయి చూపిందని, పాలకవర్గాలు భూములకు భూములు కబ్జా చేస్తున్నారని, జనం సమస్యలు పరిష్కారం కావాలంటే కత్తెర గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని, కత్తెర గుర్తుతో అవినీతిని కత్తిరిద్దాం...మంచి మార్పును నిర్మిద్దాం అని రాయబండి పాండురంగాచారి కోరారు. ప్రచార భాగంలో మోత్కూరు మల్లాచారి మల్లోజుల శేఖరా చారి,ఎస్.వి రాములు, అల్వాల శ్రీనివాస్ గౌడ్, మట్టోజు స్వామీ, ఆర్ శోభరాణి,నాగలక్ష్మి మరియు మహిళలు యువకులు పాల్గొన్నారు.



## కొనసాగుతున్న చేరికలు, బీజేపి వైపే ప్రజలు.!



**ఎల్బీనగర్, నవంబర్ 21 మనం న్యూస్ :** ఎన్నికల ప్రచారంలో భాగంగా ఈరోజు ఎల్బీనగర్ నియోజకవర్గం చంపాపేట్ డివిజన్ పరిధిలో హరిజన బస్తీ సిద్ధార్థ స్కూల్ నందు ఎన్నికలు దగ్గర పడుతుండడంతో చంపాపేట్ డివిజన్ బీజేపీకి ప్రజలు భారీగా మద్దతు తెలుపుతున్నారు. నరేంద్ర మోడీ గారి పాలనకు ఆకర్షితులై బిజెపి అభ్యర్థి సామ రంగారెడ్డి సమక్షంలో బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బిజెపి చంపాపేట్ డివిజన్ కార్పొరేటర్ వంగా మధుసూదన్ రెడ్డి గారి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ యువ నాయకుడు గుమ్మడవెల్లి సాయి కిరణ్ మరియు బాలకృష్ణ, వెంకటేష్, సాయి చరణ్ యాదవ్, శివ యాదవ్, నందు, పార్వతి, ఇతర పార్టీ నాయకులు భారీగా చేరారు. ఈసారి ఎన్నికల్లో బీజేపీ గెలుపు కోసం అందరం కలిసి పని చేస్తామని హామీ ఇస్తున్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ బీజేపీ వస్తే ప్రతి ఇంటికి సంక్షేమ పథకాలు వస్తాయి, అని బెదిరింపు రాజ కీయాలు కాకుండా నిజాయితీ విలువలతో కూడిన రాజ కీయం బీజేపీతో సాధ్యం అని అన్నారు.

## ఇక్కడే జననం – ఇక్కడే మరణం

- **ఆర్టీసీ డిపో గుర్రంగూడ నుంచి ఏటు పోయిందో మంత్రి సబితా చెప్పాలి**
- **సింగర్ సాయిచంద్‌కు అంత్యక్రియలు చేయలేని దుస్థితిలో బీఆర్ఎస్ పాలన**
- **మళ్లీ సీఎం కేసీఆర్ వస్తే ప్రభుత్వ ఉద్యోగులకు జీతాలు ఉండవు**



**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 21 (మనం న్యూస్) :** నేను పుట్టిన గడ్డకు మంచి పేరు తీసుకొస్తాను తప్పా... మంత్రి సబితా ఇంద్రారెడ్డి లాగా... పార్టీలు మారి నమ్మిన కార్యకర్తలను నట్టేట ముంచనని హామీ ఇచ్చారు. మహేశ్వరం నియోజకవర్గం బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. బడంగ్ పేట కార్పొరేషన్ అధ్యక్షులు చెరుకుపల్లి వెంకటరెడ్డి, కార్పొరేటర్లు గడ్డం లక్ష్మారెడ్డి, దడిగె శంకర్ ఆధ్వర్యంలో గుర్రంగూడలో ప్రచారం చేశారు.ఈ సందర్భంగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలకగా... బీజేవైఎం నాయకులు భారీ పూలదండతో రంగారెడ్డి జిల్లా అధ్యక్షులు బొక్క నర్సింహారెడ్డికి అందెల శ్రీరాములును సత్కరించారు. కాలనీల్లో ఆడపడుచులు కాషాయం కండువాలు కప్పుకుని కదం తొక్కారు. వీధుల్లో కాషాయదళం, యువకులు ఉత్సాహంగా పాల్గొని ఈనెల 30న జరిగే పోలింగ్ లో బీజేపీకి ఓట్లు వేసి శ్రీరాములన్న భారీ మేజర్టీ ఇవ్వాలని బీజేపీ నేతలు కోరారు.

# ఉప్పల్‌లో గెలిచిపోయామనిపిస్తుంది

**రంగారెడ్డి బ్యూరో, నవంబర్ 22 (మనం న్యూస్) :** ఉప్పల్ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఉప్పల్ నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గెలుపుకు మద్దతుగా, సోమవారం సాయంత్రం 5గంటలకు ఉప్పల్ రింగ్ రోడ్ లో కేటీఆర్ రోడ్ షో నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఉప్పల్ ఎమ్మెల్యే భేతి సుభాష్ రెడ్డి, ఎన్నికల ఇన్చార్జ్ రావుల శ్రీధర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాగిడి లక్ష్మారెడ్డి, సింగిరెడ్డి సోమశేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ రాష్ట్ర కార్యదర్శి తాడూరి శ్రీనివాస్, కార్పొరేటర్లు శాంతి సాయిజెన్ శేఖర్, బన్నాల గీత ప్రవీణ్ ముదిరాజ్, మరియు పలువురు డివిజన్ ప్రెసిడెంట్లు, ముఖ్య నాయకులు, మహిళా కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేశారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ.. ఉప్పల్ రోడ్డు షో కి విచ్చేసిన సోదర సోదరీమణులందరికీ పేరుపేరునా ధన్యవాదాలు. అందరికీ నమస్కారాలు. మీ అందర్నీ చూస్తుంటే ఉప్పల్లో గెలిచిపోయామని పిస్తుంది. బండారి లక్ష్మారెడ్డి నాయకత్వంలో ఈరోజు అందరూ సమిష్టిగా పని చేస్తున్నారు. ఎమ్మెల్యే సుభాష్ రెడ్డిగా రాగిడి లక్ష్మారెడ్డి సోమశేఖర్ రెడ్డి, కార్పొరేటర్లు, ముఖ్య నాయకులు, అందరికీ హృదయపూర్వక ధన్యవాదాలు. ఇక్కడికి విచ్చేసిన మీ అందరిని చూస్తుంటే ఏ పోటీ లేకుండానే ఎలక్షన్ అయి పోయినట్లుగా కనబడుతుంది. గడిచిన ఐదు సంవత్సరాలలో ఉప్పల్ నియోజక వర్గంలో మంచినీళ్లు, రోడ్లు మరియు చెయ్యాల్సిన అభివృద్ధి కార్యక్రమాలన్నీ చేస్తున్నాం. ఇంకా చెయ్యాల్సిన పనులు చాలా ఉన్నాయి.30 తారీఖు మీరం దరూ ఓటింగ్‌లో పాల్గొని కారు గుర్తుకు ఓటేసి, అభ్యర్థి లక్ష్మారెడ్డి గారిని గెలిపించాలని కోరుతున్నాను.. మేము చేసిన అభివృద్ధి మీ కళ్లముందే స్కై వాక్ రూపంలో కనపడుతుంది. మెట్రోని ఈసీఐఎల్ కాప్ర దాక తీసుకుపోవాల్సిన అవసరం ఉంది. తప్పకుండా తీసుకెళ్తాము. డ్రైనేజీ వ్యవస్థని మంచిగా చేసుకోవాల్సిన అవసరం ఉంది అది కూడా తప్పకుండా చేస్తాముఉప్పల్లో ఉండే పారిశ్రామిక వాడల వారందరికీ 24గంటలు కరెంట్ ఇవ్వడం వల్ల సంపూర్ణంగా ఉత్పత్తి జరుగుతుంది. వారికి ఇంకా కొన్ని మంచి కార్యక్రమాలు రూపొందించబోతున్నాం. డిసెంబర్ 3 తర్వాత, కెసిఆర్ గారు ముఖ్యమంత్రి అయిన తర్వాత, నాలుగు కొత్త కార్యక్రమాలు మొదలు పెడుతున్నాము.అవన్నీ కూడా డిసెంబర్ 3 తారీకు తర్వాత లక్ష్మారెడ్డి గెలిచాక ఆ కొత్త కార్యక్రమాలు మొదలు పెడతాము.

### మొదటిది సౌభాగ్య లక్ష్మి కార్యక్రమం

18 ఏండ్లు నిండిన మహిళలందరికీ నెలకు 3వేల రూపాయల భృతి ఇచ్చే కార్యక్రమం.. అదేవిధంగా తెల్ల రేషన్ కార్డు ఉన్నవారందరికీ సన్న బియ్యం ఇచ్చే కార్యక్రమం..అదేవిధంగా కేసీఆర్ బీమా అనే కార్యక్రమం. ఇవన్నీ గెలిచిన తర్వాత అమలు చేస్తాము.ఉప్పల్లో డెవలప్మెంట్ జరగాలన్నా, ఐటీ కంపెనీలు రావాలన్నా, మన రహదారులు బాగుపడాలన్నా, కెసిఆర్ నాయకత్వంలో బాగుపడతాయి తప్ప అల్లాటప్ప నాయకుల వల్ల కాదు.30 వ తారీఖు నాడు తప్పకుండా ఓటింగ్లో పాల్గొనండికారు గుర్తుకు ఓటెయ్యండి, భారీ మెజారిటీతో బండారి లక్ష్మారెడ్డిని గెలిపించి అసెంబ్లీకి పంపించండి.

# అభివృద్ధికి పట్టం కట్టాలి

**బడంగ్‌పేట్, నవంబర్ 21 మనం న్యూస్ :** బడంగ్‌పేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 01,22,23, డివిజన్‌లకు సంబంధించిన శివ నారాయణపురం బస్టాండ్ దగ్గర, 20,21,30,32, డివిజన్‌లకు సంబంధించిన బడంగ్ పేట్ బస్టాండ్ దగ్గర, 28,29 డివిజన్‌లకు సంబంధించిన గాంధీనగర్ చౌరస్తాలలో ఏర్పాటు చేసిన ఎన్నికల ప్రచార సభలలో మహేశ్వరం నియోజక వర్గ బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి పాల్గొని కారు గుర్తుపై ఓటు వేసి గెలిపించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ బడంగ్ పేట్ మున్సిపల్ కార్పొరేషన్లో ఈ స్వల్ప కాలంలో జరిగిన అభివృద్ధి ఒక్కసారి గమనించి,అభివృద్ధికి పట్టం కట్టలన్నారు. ఈ ప్రాంతంలో ఊహించని అభివృద్ధి చేసినట్లు సకల సౌకర్యాలు కల్పించినట్లు తెలిపారు. మునిసిపల్ కార్యాలయం,జిల్లా గ్రంథాలయం,ప్రజా భవన్, క్రీడా మైదానం, కళాశాలలు,ఆస్పత్రులు ఏర్పాటు చేసి అభివృద్ధికి బాటలు వేసినట్లు పేర్కొన్నారు. భారీగా హాజరైన ప్రజలు సబితమ్మకు మంగళహారతులు పట్టారు. క్రేన్ సహాయంతో భారీ పూలమాలను వేసారు. గులాబీ పూల వర్షం కురిపించారు. ఘనంగా స్వాగతం పలికిన వారందరికీ సబితమ్మ ధన్యవాదాలు తెలిపారు. మరింత అభివృద్ధికి మరొక్కమారు బిఆర్ఎస్‌ను ఆశీర్వదించాలని కోరారు. బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు రైతు వ్యతిరేక విధానాలు అవలంభిస్తాయి. కేంద్ర బీజేపీ ప్రభుత్వం ఢిల్లీలో రైతుల ఉసూరు పోసుకున్నారని,కాంగ్రెస్ పార్టీ పక్క రాష్ట్రంలో 3 గంటల విద్యుత్ ఇస్తున్నారన్నారు. రోడ్ షోలలో పెద్ద ఎత్తున తరలివచ్చిన ప్రజలను ఉద్దేశించి మహేశ్వరం నియోజకవర్గ బిఆర్ఎస్ అభ్యర్థి, మంత్రి సబితా ఇంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఎన్నికలు రాగానే పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలు పెంచకుండా, ఎన్నికలు ముగిసి ఫలితాలు రాగానే మళ్ళీ ధరలు పెంచుతారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అధికారంలోకి వచ్చిన వెంటనే 400 కే గ్యాస్ అందిస్తారని అన్నారు. 2 వేలు ఉన్న ఆసరా పెన్షన్లు 5 వేలు,4 వేలు ఉన్న వికలాంగుల పెన్షన్ 6 వేల వరకు పెంచబోతున్నట్లు తెలిపారు. మహిళలకు ప్రతి నెల సౌభాగ్య లక్ష్మీ పథకం ద్వారా 3 వేలు అందిస్తామని, రైతు భీమా లాగా 93 లక్షల తెల్ల రేషన్ కార్డు దారులకు భీమా సౌకర్యం కలిస్తామన్నారు. మహేశ్వరం నియోజకవర్గములో ఆసరా పెన్షన్లు 576 కోట్లు, కళ్యాణలక్ష్మి కింద 108 కోట్లు,షాది ముబారక్ పథకంతో 51 కోట్లు, ముఖ్యమంత్రి సహాయనిధితో 15 కోట్ల సహాయం చేసినట్లు మంత్రి సబితా ఇంద్రారెడ్డి పేర్కొన్నారు. నియోజకవర్గములోని పట్టణ ప్రాంతాల్లో 16 కోట్లతో సమీకృత మార్కెట్ సముదాయాలు నిర్మిస్తున్నట్లు,8 కోట్లతో మోడ్రెన్ దోబీ ఘాట్‌లు, గొర్రెల పంపిణీకి 42 కోట్లు,చేపల పంపిణీకి 5 కోట్లు, నియోజ కవర్గములో 84 కుల సంఘాలకు స్థలాలు కేటాయించి ఆత్మగౌరవ భవనాలకు నిధులు కేటాయించినట్లు, తెలిపారు. మన మహేశ్వరం నియోజకవర్గములోని బడంగ్ పేట్,మీర్ పేట్, తుక్కుగూడ, జల్ పల్లి జంట కార్పొరేషన్లు,జంట మునిసిపాలిటీలలో 832 కోట్ల రూపాయల భారీ నిధులతో అభివృద్ధి పనులు చేపట్టినట్లు మంత్రి తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గంలోని అన్ని పట్టణ ప్రాంతాల అభివృద్ధికి కృషి



చేస్తున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ పరిధిలో ట్రాంక్ లైన్లు,నాళాల నిర్మాణాలతో వరదనీటి ముంపు సమస్యలకు పరిష్కారం చూపుతున్నట్లు తెలిపారు. నాలాల అభివృద్ధికి 110 కోట్లతో మహేశ్వరం నియోజకవర్గంలో పనులు జరుగుతున్నాయన్నారు..తాగునీటి సమస్య లేకుండా చేయటానికి 280 కోట్లతో మిషన్ భగీరథ ద్వారా పనులు చేపడుతున్నట్లు నూతన పైప్ లైన్లు, ట్యాంకులు, రిజర్వాయర్ల నిర్మాణం జరుగుతుందన్నారు.రానున్న కాలంలో శంషాబాద్ ఎయిర్పోర్ట్ నుండి తుక్కుగూడ మీదుగా కందుకూరు వరకు 6600 కోట్లతో మెట్రో నిర్మాణం చేపడతామన్నారు.మళ్ళీ అధికారంలోకి వచ్చిన తర్వాత బాలాపూర్ క్రాస్ రోడ్డు వద్ద ఫ్లై ఓవర్,నియోజకవర్గానికి ప్రభుత్వ ఇంజనీరింగ్ కళాశాల ఏర్పాటుకు కృషి చేస్తామన్నారు. నియోజకవర్గములో 176 కోట్ల రూపాయల భారీ నిధులతో మెడికల్ కళాశాలకు కూడా శంకుస్థాపన చేసినట్లు వచ్చే విద్యా సంవత్సరం నుండి అందుబాటులోకి వస్తుందన్నారు. 6 కోట్లతో మహేశ్వరం కమ్యూనిటీ హెల్త్ సెంటర్ ను 50 పడకలుగా అప్ గ్రేడ్ చేసినట్లు తెలిపారు. అదేవిధంగా 13 బస్తీ దవాఖానలు,8 అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌లు,16 పల్లె దవాఖానలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. మహేశ్వరం నియోజకవర్గములో 280 కోట్ల భారీ నిధులతో విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తెచ్చామని పేర్కొన్నారు.40 కోట్లతో అర్బన్ ఫారెస్ట్ పార్కులను అభివృద్ధి చేసినట్లు సబితా ఇంద్రారెడ్డి తెలిపారు. పురాతన దేవాలయాల అభివృద్ధికి 10 కోట్లు కేటాయించినట్లు మంత్రి పేర్కొన్నారు.

## జల్‌పల్లి కాంగ్రెస్ గూటికి ఎంఐఎం పార్టీ కౌన్సిలరు



**బాలాపూర్ బ్యూరో, నవంబర్ 21 (మనం న్యూస్):** మహే శ్వరం నియోజకవర్గం జల్ పల్లి పురపాలక సంఘం 4వ వార్డు నుండి ఎంఐఎం పార్టీ కౌన్సిలరుగా గెలిచినా జింకల రాధికాత న కార్యకర్తలతో కలసి మహేశ్వరం నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిచ్చన్న గారి లక్ష్మారెడ్డి (కే. ఎల్. ఆర్) సమక్షంలో కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. వారికి కాంగ్రెస్ పార్టీ కండువా కప్పి సాదారణముగా స్వాగతించారు కే. ఎల్. ఆర్. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ మ్యాని ఫెస్టోలో ఉన్న ఆరు గ్యారంటీ హామీ పథకాలకు ఆకర్షితులై వివిధ పార్టీల నేతలు, అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ లో చేరడం అభినందనీయమన్నారు. యువతీ యువకులు, ప్రజల నమ్మ కా న్ని వమ్ముచేయకుండా మహేశ్వరం నియోజకవర్గం అభి వృద్ధికి కృషి చేస్తామన్నారు. త్వరలో జరిగే ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. పార్టీ అభివృద్ధికి ప్రతి నాయకుడు, కార్యకర్త సైనికుల్లా పని చేయాలని సూచించారు.

## సబితమ్మకు మద్దతుగా ఎంఐఎం, బీఆర్ఎస్ నేతల ప్రచారం



**బాలాపూర్ బ్యూరో, నవంబర్ 21 (మనం న్యూస్) :** మహేశ్వరం నియోజకవర్గం జల్ పల్లి పురపాలక సంఘంలో బీఆర్ఎస్ పార్టీ అధికారమే లక్ష్యంగా సబితమ్మకు మద్దతుగా ఎంఐఎం, బీఆర్ఎస్ పార్టీల నేతలు ప్రచారంలో దూసుకెళ్తున్నారు. ఇందులోనే భాగంగా మంగళవారం జల్ పల్లి పురపాలక సంఘం 26వ వార్డు రీ ప్రెజెంటేటివ్ ఎంఐఎం కౌన్సిలర్ సయ్యద్ అలీ తో కలసి బీఆర్ఎస్ మైనార్టీ నాయకుడు సయ్యద్ ఖాజా పాషా 21,22,23 వార్డులలో ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భముగా ఓటర్లతో మాట్లాడుతూ జల్ పల్లి మున్సిపాల్టీలో స్థానిక ఎమ్మెల్యేగా విద్యాశాఖ మంత్రి పి. సబితా ఇంద్రారెడ్డి, బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి పనుల గురించి తెలుపుతూ నవంబర్ 30వ తేదీన జరగనున్న అసెంబ్లీ ఎన్నికలల్లో బీఆర్ఎస్ పార్టీ కారు గుర్తుపై ఓటు వేసి మహేశ్వరం నియోజకవర్గం నుండి సబితమ్మకు ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో సయ్యద్ ఫిరోజ్, ముహమ్మద్ గౌస్, జరీనా బేగం తదితరులు పాల్గొన్నారు.



నాచారం డివిజన్ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఉప్పల్ నియోజకవర్గం బారాసా ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి సమక్షంలో గులాబీ కండువా కప్పుకున్నారు.
– రంగారెడ్డి బ్యూరో నవంబర్ 22 (మనం న్యూస్)

# కుత్బుల్లాపూర్‌లో కాంగ్రెస్ గెలవడం ఖాయం

- హస్తం గెలుపు కోసం కెఎస్ఆర్ అహర్నిశలు కృషి
- జనాన్ని సమాయత్తం చేయడంలో చురుకైన నేతగా
- నిత్యం ప్రజల్లో ఉంటూ పార్టీని బలోపేతం చేస్తున్న కెఎస్ఆర్



**కుత్బుల్లాపూర్, నవంబర్21(మనం న్యూస్):** కుత్బుల్లాపూర్ నియోజకవర్గంలో రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరడం ఖాయమని కాంగ్రెస్ నాయకులు కొలన్ శ్రీనివాసరెడ్డి అన్నారు.కుత్బుల్లాపూర్ అసెంబ్లీ సెగ్మెంట్లో కాంగ్రేస్ పార్టీ నుండి బరిలో ఉన్న కొలన్ హన్మంత్రెడ్డి గెలుపు కోసం పార్టీ సీనియర్ నేత కొలన్ శ్రీనివాస్రెడ్డి(కేఎస్ఆర్) అహర్నిశలు పాటుపడుతున్నాడు. కుత్బుల్లాపూర్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కొలన్ హన్మంత్ రెడ్డికి మద్దతుగా, కొలన్ శ్రీనివాస్ రెడ్డి ప్రతిరోజు పాదయాత్రలో పాల్గొంటున్నారు. నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ లో ఇంటింటికి ప్రచారం చేపడుతూ ప్రజలను చైతన్యవంతులు చేస్తూ, ప్రచారాన్ని విస్తృతంగా చేపడుతున్నారు. మంగళవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని పంచవతి అపార్ట్మెంట్ వాసులు ఏర్పాటు చేసిన సమావేశానికి హాజరైన శ్రీనివాసరెడ్డి, ఎమ్మెల్యే అభ్యర్థి కూమర్తె మేఘనా రెడ్డితో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా కొలన్ శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ... నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి వస్తున్న విశేష స్పందనకి మద్దతుగా నిలిచిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు. కుత్బుల్లాపూర్ లో కాంగ్రెస్ గెలవడం ఖాయమని, ప్రజలు తమపై పెట్టిన నమ్మకాన్ని కచ్చితంగా కాంగ్రెస్ పార్టీ నిలబెట్టుకుంటుందని హామీ ఇచ్చారు. అనంతరం ప్రగతినగర్ సీనియర్ సిటిజన్ అసోసియేషన్ వారితో చర్చలు జరిపి కాంగ్రెస్ పార్టీని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.

**అనారోగ్యంగా ఉన్న... ముమ్మరంగా ప్రచారం...**

నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో కొలన్ శ్రీనివాసరెడ్డి ప్రచారాన్ని ముమ్మరం చేశారు. తన ఆరోగ్య స్థితిని కూడా లెక్కచేయకుండా... జ్వరంతో ఇబ్బంది పడుతున్న ప్రజశ్రేయస్సుకై, ప్రతిరోజు పార్టీ బలోపేతానికై పాదయాత్రలు చేస్తూ, ఇంటింటికి తిరుగుతూ కాంగ్రెస్ పార్టీ అమలు చేసే ఆరు గ్యారెంటీల పథకాలను ప్రతి ఒక్కరికి వివరిస్తూ ముందుకు వెళ్తున్నారు. కుత్బుల్లాపూర్ అభివృద్ధికి ఇంకా ఎన్నో మౌలిక వసతుల అవసరముందని, కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తేనే అభివృద్ధి సాధ్యమని ఈ సందర్భంగా తెలియజేశారు.

# ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళనం



**మహేశ్వరం నవంబర్ 21 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ లోని కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ప్రచారం లో భాగంగా వందలాది మందితో ముస్లిం సోదరుల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేయడం జరిగింది.మహేశ్వరం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి బలోపేతానికి సమావేశం జరిగింది.. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. రాబోయే ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు హామీలను ప్రజలకు తెలియజేస్తూ కాంగ్రెస్ పార్టీ చేతి గుర్తు కు ఓటు వేసి బారి మేజరిటీ తో గెలిపించాలని సమావేశంలో సూచించడం జరిగింది. సమావేశం అనంతరం సరూర్నగర్ డివిజన్ టిఆర్ఎస్, బిజెపి, పార్టీల నుంచి సుమారు వందమంది యువకులు కాంగ్రెస్ పార్టీలో చేరడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మహేశ్వరం ఎమ్మెల్యే కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి సతీమణి కిచ్చన్నగారి విజయలక్ష్మి రంగారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చల్ల నరసింహారెడ్డి కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు దేప భాస్కర్ రెడ్డి ముఖ్య నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొనడం జరిగింది.



# తొమ్మిదేళ్ల పాలనలలో టిఆర్ఎస్ ప్రజలకు చేసింది ఏమీ లేదు

- సర్వేలన్నీ బీజేపీకి అనుకూలంగానే ఉన్నాయి
- కుత్బుల్లాపూర్‌లో టిఆర్ఎస్ కాంగ్రెస్ రెండో స్థానం కోసం పోటీ పడతాయి
- జన సైనికులకి సముచిత స్థానం కల్పిస్తాను
- జనసేన జంగ్ సైరాన్ సభకు హాజరైన శ్రీశైలం గౌడ్

**కుత్బుల్లాపూర్,నవంబర్21(మనం న్యూస్):** తొమ్మిదేళ్ల పరిపాలనలో టిఆర్ ఎస్ ప్రజలకు చేసిందేమీ లేదని కుత్బుల్లాపూర్ బిజెపి అభ్యర్థి కూన శ్రీశైలం గౌడ్ అన్నారు. సుభాష్ నగర్ డివిజన్లో కనీస మౌలిక వసతులు కల్పించడంలో ఎమ్మె ల్యే పూర్తిగా విఫలమయ్యాడని, తాను ప్రజలకు చేసింది శూన్యమేనని ఆరోపిం చారు. తాను గతంలో ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు నియోజకవర్గంలో ఎన్నో అభి వృద్ధి పనులు చేశానని, మరలా తనను ఎమ్మెల్యేగా గెలిపిస్తే మరిన్ని అభి వృద్ధి పనులు చేపడతానని సుభాష్ నగర్ ప్రజలకు తెలిపారు. అనంతరం సూరా రం డివిజన్లో పర్యటిస్తూ ప్రజలను తమల సమస్యలు అడిగి తెలుసుకుని అధికా రంలోకి రాగానే వెంటనే తమ సమస్యలను నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. కుత్బుల్లాపూర్ లో బిజెపినే గెలుస్తుందని, సర్వేలన్నీ బిజెపికే అనుకూలంగా ఉన్నాయని... టిఆర్ఎస్,కాంగ్రెస్ రెండో స్థానం కోసం పోటీ పడతాయని ఎన్నికల ప్రచారంలో భాగంగా శ్రీశైలం గౌడ్ అన్నారు.

**జనసేన జంగ్ సైరన్ సభకు హాజరైన శ్రీశైలం గౌడ్.**

కుత్బుల్లాపూర్ నియోజకవర్గం, షాపుర్ నగర్ చౌరస్తాలో జనసేన కుత్బుల్లాపూర్ ఇంఛార్జి నందగిరి సతీష్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన 'జనసేన జంగ్ సైరాన్' సభకు కూన శ్రీశైలం గౌడ్ సోమవారం హాజరయ్యారు. ఈ సందర్భంగా శ్రీశైలం గౌడ్ మాట్లాడుతూ. జనసేన మద్దతు తో కుత్బుల్లాపూర్‌లో బీజేపీ గెలవడం ఖాయమని అన్నారు. పవన్ కళ్యాణ్ అంటే తనకు వ్యక్తిగతంగా ఎంతో అభిమానమని అన్నారు. రాబోయే రోజుల్లో కుత్బుల్లాపూర్‌లోని జనసేన నాయకులకు సముచిత స్థానం కల్పిస్తామని, వారికి అన్ని విధాలుగా అండగా ఉంటా నని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు,కార్యకర్తలు, జనసైనికులు తదితరులు ఉన్నారు.



# మహేశ్వరం చూపు బీజేపీ వైపే

- హైకోర్టు న్యాయవాదుల జేఏసీ శ్రీరాములన్నకు మద్దతు
- అందెల శ్రీరాములు, బీజేపీ ఎమ్మెల్యే అభ్యర్థి





**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 21 (మనం న్యూస్):** మహేశ్వరం నియోజకవర్గం సరూర్ నగర్ డివిజన్ లో ఇవాళ ఎన్నికల ప్రచారం నిర్వహించారు బీజేపీ అభ్యర్థి అందెల శ్రీరాములు యాదవ్. లక్ష్మీనగర్, ఖిఆఐ కాలనీ, విజయపురి కాలనీ, చావిడి కాలనీల్లో ఇంటింటి ప్రచారం చేశారు. మహిళలు పెద్దసంఖ్యలో



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు సిద్దూ ముదిరాజ్, రంగారెడ్డి జిల్లా నాయకులు ఆరుట్ల సురేష్, బాణాల ప్రవీణ్ సహా డివిజన్ నాయకులు పాల్గొన్నారు. అనంతరం కందుకూర్ మండలం జైత్వారం, తిమ్మాపురం, దెబ్బడగూడ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో మండల అధ్యక్షులు అశోక్ గౌడ్,







కన్వీనర్ ఏల్మేటి దేవేందర్ రెడ్డి ఆధ్వర్యంలో పెద్ద సంఖ్యలో బీజేపీలో చేరారు. ఈ సందర్భంగా కాషాయం కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు అందెల శ్రీరాములు యాదవ్. తెలంగాణ హైకోర్టు అడ్వకేట్స్ జేఏసీ సభ్యులు అందెల శ్రీరాములును కలిసి మద్దతు తెలిపారు. బీసీ ముఖ్యమంత్రి, బీసీ అభ్యర్థికి ఇవ్వటం వల్ల బీజేపీకి తమ సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నట్లు రాష్ట్ర అడ్వకేట్స్ జేఏసీ అధ్యక్షులు నాగుల శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. ఎస్సీ వర్గీకరణకు దేశ ప్రధాని నరేంద్రమోడీ గారు కమిటీ వేస్తామని హామీ ఇచ్చారని.. అందువల్ల ఎస్సీ, బీసీలందరూ శ్రీరాములుకు ఓటు వేసి అత్యధిక మేజార్టీ ఇవ్వాలని కోరారు న్యాయవాదులు. ఈకార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గం ప్రజాప్రతినిధులు, బీజేపీ, బీజేవైఎం, మహిళా మోర్చా నాయకులు పాల్గొన్నారు.



## తెలంగాణ జన జాగృతి ఫోరమ్ అధ్యక్షురాలు బిఆర్ఎస్‌లో చేరిక



**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 21 (మనం న్యూస్):** తెలంగాణ జన జాగృతి ఫోరం అధ్యక్షురాలు కోటగిరి ఉషారాణి ఎల్బీనగర్ ఎమ్మెల్యే దేవి రెడ్డి సుధీర్ రెడ్డి, ముద్దగౌని రామ్మోహన్ గౌడ్ ఆధ్వర్యంలో ఐటీ శాఖ మంత్రి కేటీఆర్ సమక్షంలో బిఆర్ఎస్ పార్టీ లో చేరారు. ఈ సందర్భంగా మంత్రి పార్టీకండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నియోజకవర్గంలో సుధీర్ రెడ్డి గెలుపుకై తన వంతు కృషి చేస్తానని తెలిపారు. ముఖ్యమంత్రి కేసీఆర్ తో నే యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలి పా రు. రాష్ట్రం సుభిక్షంగా ఉండాలి అంటే మరొకసారి బి అర్ ఎస్ ను గెలిపిద్ధాం అని అన్నారు.

## భవిష్యత్ తరాల కోసం బిఆర్ఎస్ పార్టీని గెలిపిస్తామంటున్న సీనియర్ సిటిజన్స్



**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 21 (మనం న్యూస్):** ఉప్పల్ డివిజన్ లోని సూర్యనగర్ కమ్యూనిటీ హాల్లో గోల్డెన్ బోరడ్స్ సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ వారు ఎర్పాటు చేసిన ఆత్మీయ సమావేశానికి బిఆర్ఎస్ పార్టీ ఉప్పల్ నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి హాజరయ్యారు. ఈ సందర్భంగా అసోసియేషన్ వారు తమ కాలనీ లోని పలు సమస్యల గురించి విన్నవిస్తూనే, కేసీఆర్ నాయకత్వంలో తెలంగాణ చాలా అభివృద్ధి చెందిందన్నారు. ఒకప్పటి తెలంగాణకు ఇప్పటి తెలంగాణకు చాలా వ్యత్యాసం ఉందన్నారు. కేసీఆర్ మూడవసారి ముఖ్యమంత్రి అయితే భవిష్యత్ తరాలకు మంచి జరుగుతుందని ఆశాభావం వ్యక్తం చేస్తూ, ఉప్పల్ నియోజకవర్గంలో బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటేసి భారీ మెజారిటీతో గెలిపిస్తామని తమ సంపూర్ణ మద్దతు తెలిపారు.ఈ సందర్భంగా బండారి లక్ష్మారెడ్డి మాట్లాడుతూ, తనకు మద్దతు తెలిపిన అసోసియేషన్ వారికి ధన్యవాదాలు తెలిపారు. తన దృష్టికి తీసుకొచ్చిన సమస్యలన్నింటినీ ఎన్నికల తర్వాత పూర్తి చేస్తామంటూ, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని కోరారు.



హయత్ నగర్ డివిజన్ పరిధిలోని లెక్చరర్స్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారి కార్తీక మాస వన భోజన మహోత్సవ కార్యక్రమం ఆటోనగర్ డీర్ పార్క్ నందు నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎల్.బి.నగర్ భారాస పార్టీ అభ్యర్థి, ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి పాల్గొన్నారు.

రంగారెడ్డి బ్యూరో నవంబర్ 21 (మనం న్యూస్)

# కాంగ్రెస్... తెలంగాణను అంధకారంలోకి నెట్టాలని చూస్తుంది

**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 21 (మనం న్యూస్) :** కాంగ్రెస్ పార్టీ, కర్ణాటకలో అవలంభించిన విధానాన్నే, తెలంగాణలో కూడా అమలు చేసి, ఉచిత విద్యుత్ పేరుతో తెలంగాణ ప్రజలను నమ్మించి, అంధకారంలోకి నెట్టాలని చూస్తున్న కాంగ్రెస్ పార్టీకి డిపాజిట్ కూడా రాదని ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి ఎద్దేవ చేశారు. ఈ మేరకు చర్లపల్లి డివిజన్ లో, తెలంగాణకు బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధిని, కేసీఆర్ భరోసా మేనిఫెస్టోను వివరిస్తూ విస్తృతంగా ప్రచారం చేశారు. ఈ నేపథ్యంలో ఉదయం పద్మశాలి టౌన్షిప్‌లో మార్నింగ్ వాకర్స్ ని కలిసి కేసీఆర్ నాయకత్వాన్ని బలపరచాలని కోరారు. అనంతరం వైష్ణవి ఎంక్లేవ్‌లో బ్యాడ్మింటన్ ప్లేయర్స్ ని కలిసి, తెలంగాణలో స్పోర్ట్స్ కి కేసీఆర్ ఎంత ప్రాధాన్యత ఇచ్చారో తెలియజేసారు. అలాగే అంజనా క్లాసిక్ గేటెడ్ కమ్యూనిటీ వారిని కలిసి కాంగ్రెస్ నాయకులు గృహజ్యోతి పేరుతో 200 యూనిట్ల ఉచిత కరెంట్ ఇస్తామంటూ మాయమాటలు చెప్తున్నారని, వాటిని నమ్మి మోసపోవద్దంటూ వేడుకున్నారు. తెలంగాణలో 24 గంటల కరెంట్ కొనసాగాలంటే, అభివృద్ధిలో తెలంగాణ దేశంలోనే నెంబర్ వన్ గా నిలవాలంటే, కేసీ ఆర్



గారి నాయకత్వాన్ని గెలిపించాలని, మూడవసారి ముఖ్యమంత్రిని చెయ్యాలని, అందుకు ఉప్పల్ నియోజకవర్గంలో కారు గుర్తుకు ఓటేసి తనని భారీ మెజారిటీతో గెలిపించాలని అభ్యర్థించారు.

# సంక్షేమ పథకాల సృష్టికర్త కేసీఆర్..

**రంగారెడ్డి బ్యూరో నవంబర్ 21 (మనం న్యూస్) :** అడగనిది అమ్మైనా అన్నం పెట్టదు అంటారు, అలాంటిది ఎవ్వరు అడగకుండా, ఎక్కడా ధర్నాలు, రాస్తారోకోలు చెయ్యకుండానే, ఏ రాష్ట్రంలో లేని ఎన్నో సంక్షేమ పథకాలకు రూపకల్పన చేసి, వాటిని విజయవంతంగా అమలు చేస్తూ, పేదప్రజలకు అండగా నిలిచిన కేసీఆర్ ని మూడవసారి ముఖ్యమంత్రిని చేస్తాం అంటూ, ఉప్పల్ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ గెలుపుకు మీర్ పేట్, శ్రీనివాసనగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు తమ సంపూర్ణ మద్దతు తెలుపారు. ఈ సందర్భంగా మీర్ పేట్ లో ప్రచారం చేస్తున్న ఉప్పల్ బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి బండారి లక్ష్మారెడ్డి గని శ్రీనివాస నగర్ కాలనీ వెల్ఫేర్ అసోసియేషన్ వారు కార్పొరేటర్ జెరిపోతుల ప్రభుదాస్ ఆధ్వర్యంలో, మర్యాదపూర్వకంగా కలిసారు. తమ కాలనీ వాళ్లకు ఏ అవసరం వచ్చినా ఆదుకునే గొప్ప మనసున్న నాయకుడు, పేదలను బి ఎల్ ఆర్ ట్రస్ట్ ద్వారా సహాయపడుతున్న బండారి లక్ష్మారెడ్డి కారు గుర్తుకు ఓటు వేసి, ఉప్పల్ నియోజకవర్గం నుండి భారీ మెజారిటీతో గెలిపించి అసెంబ్లీకి పంపిస్తాం అంటూ ఏకగ్రీవంగా తీర్మానం చేశారు.







ఇబ్రహీంపట్నం నియోజకవర్గం, తూర్కయంజాల్ మున్సిపాలిటీలోని మునగనూర్,తొర్రుర్, బ్రాహ్మణపల్లిలో స్థానిక ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డితో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు క్యామ మల్లేష్.
– రంగారెడ్డి బ్యూరో నవంబర్ 21 (మనం న్యూస్) :

## మీ ఆశీర్వాద బలమే విజయానికి పునాది

**వికారాబాద్, ఆగస్టు 21,మనం ప్రతినిధి :** తాండూరు ఎమ్మెల్యే పైలెట్ రోహిత్ రెడ్డిని భారీ మెజా ర్టీతో గెలిపించాలని ఆయన సతీమణి ఆర్తి రెడ్డి కోరారు. మంగళవారం తాండూరు పట్టణంలోని 27వ వార్డులో ప్రచారం చేశారు. బీఆర్ఎస్ అభ్యర్థి, ఎమ్మెల్యే రోహిత్ రెడ్డి తరుపున సతీమణి ఆర్తి రెడ్డి చేసిన ప్రచారానికి వార్డు ప్రజలు బ్రహ్మరథం పట్టారు. వార్డులో ఆర్తీ రెడ్డి ఇంటింటికి తిరుగుతూ ప్రతి ఒక్కరిని ఆప్యాయంగా పలకరించి ప్రచారం చేశారు. బీఆర్ఎస్ కరపత్రాలను పంచి కారు గుర్తును గుర్తించుకోవాలన్నారు. ప్రజల ఆశీర్వాదంతో, యువకులు అభిమానంతో ఓటేసి ఎన్నికల్లో రోహిత్ రెడ్డికి భారీ మెజార్టీ అందించాలన్నారు. కాంగ్రెస్ మాటలను నమ్మి దగా పడి ఇబ్బంది పడద్దని సూచించారు. ప్రజా ఆశీర్వాదమే పైలెట్ రోహిత్ రెడ్డి విజయానికి పునాదన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ స్వప్న పరిమిల్, మార్కెట్ కమిటీ చైర్మన్ వీణా శ్రీనివాస్ చారి, కౌన్సిలర్ సంగీత ఠాకుర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే మెతుకు ఆనంద్‌ను మరోసారి ఆశీర్వదించండి

- **మన ప్రాంతాన్ని మరింత అభివృద్ధి చేసుకుందాం**

**బంట్వారం నవంబర్ 21(మనం న్యూస్) :** బంట్వారం మండలం బంట్వారం గ్రామంలో ఇంటింటికి ఎన్నికల ప్రచారం నిర్వహించిన, వికారాబాద్ జిల్లా బి ఆర్ ఎస్ పార్టీ అధ్యక్షులు, ఎమ్మెల్యే డాక్టర్ మెతుకు ఆనంద్ సతీమణి డాక్టర్ మెతుకు సబితా ఆనంద్ బిఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ మెతుకు ఆనంద్ నాయకత్వాన్ని బలపరుస్తూ... భారీ మెజారిటీతో గెలిపించాలన్నారు ఎలక్షన్ సమయంలో మాత్రమే కనిపించే సీజనల్ రాజకీయ నాయకులు మనకు వద్దు ప్రజల సమస్యల్లో సంక్షేమంలో అభివృద్ధిలో ప్రతి సందర్భంలో మీతోనే ఉన్న మొదటి క్రమ సంఖ్యలో ఉన్న కారు గుర్తుకు ఓటు వేసి మరోసారి ఆశీర్వదించండి గ్రామంలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నా బంట్వారం బి ఆర్ ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాములు యాదవ్.రైతు బంధు అధ్యక్షుడు ఖాజా పాషా . మరియూ బి ఆర్ ఎస్ పార్టీ కార్యకర్తలు.

## రేపు తాండూర్‌లో సీఎం కేసీఆర్ సభ

- **లక్ష మంది హాజరు కానున్నట్లు ఎమ్మెల్యే పైలెట్ వెల్లడి**

లక్ష మందితో రేపు తాండూరులో సీఎం కేసీఆర్ సభ నిర్వహించనున్నట్లు బిఆర్ఎస్ ఎమ్మెల్యే అభ్యర్థి పైలట్ రోహిత్ రెడ్డి మంగళవారం తెలిపారు. రేపు ఉదయం 10 గంటలకు స్థానిక విలియం మూన్ మైదానంలో ప్రజా ఆశీర్వాద సభ ఉంటుందన్నారు. నియోజకవర్గ ప్రజలందరూ కనీ విని ఎరుగని రీతిలో పెద్ద ఎత్తున తరలివచ్చి భారీ సభను విజయవంతం చేయాలని కోరారు. ఈ మేరకు విలియం మూన్ మైదానంలో జరుగుతున్న సభ ఏర్పాట్లను ఎమ్మెల్యే పరిశీలించారు.



మహేశ్వరంలో నియోజకవర్గంలో బీఆర్ఎస్, బీజేపీ అభ్యర్థులను చిత్తుగా ఓడిస్తామని కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి కిట్చెన్నగారి లక్ష్మారెడ్డి పేర్కొ న్నారు. కాంగ్రెస్ పార్టీ విజయాన్ని ఎవరూ ఆపలేరన్నారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు, అభివృద్ధి ఫలాలు అర్హులకు ఇవ్వకుండా బీఆర్ఎస్ నాయకులకే ఇచ్చారన్నారు. పార్టీ మారిన సబితా ఇంద్రారెడ్డిని చిత్తు చిత్తుగా ఓడించాలన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ మెజార్టీ స్థానాలు గెలుపొంది అధికారంలోకి రాబో తుందని ఆయన ధీమా వ్యక్తం చేశారు.
– రంగారెడ్డి బ్యూరో నవంబర్ 21( మనం న్యూస్)